ప్రజాజ్యోతి
నిజామాబాద్ కామారెడ్డి
శనివారం | 26 | ఏప్రిల్ | 2025 | పేజీలు: 5

# ఉగ్రవాదులకు వెన్నులో వణుకు పుట్టించే శిక్షలు అమలు చేయాలి



కామారెడ్డి రూరల్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 25 జమ్మూ కాశ్మీర్ పహల్గామ్ లోని పర్యటకుల బృందాన్ని లక్ష్యంగా చేసుకొని వారిపై జరిగిన భయంకరమైన ఉగ్రదాడిని ఖండిస్తున్నాం అని, ఇలాంటి దుర్మార్గ ఉగ్రవాదులకు వెన్నులో వణుకు పుట్టించే శిక్షలు అమలు చేయాలని ప్రభుత్వ సలహాదారుడు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఇది అమానవీయ చర్య అని విచారం వ్యక్తం చేస్తూ ఉగ్రవాద దాడిలో మరణించిన వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నాను అన్నారు.

# ఆసుపత్రిలో సీరియస్... అంబులెన్స్‌లో నార్మల్

## ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యం
## పెద్ద కొడపగల్ 108 అంబులెన్సులో సుఖ ప్రసవం

ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిధి ఏప్రిల్ 25 ప్రభుత్వం నార్మల్ డెలివరీలకు ప్రాధాన్యత నిస్తూ, ప్రభుత్వ ఆశయం నెరవేరాలని అనేక వేల ఖర్చు చేస్తున్నప్పటికీ, వైద్య సిబ్బంది నిర్లక్ష్యం వలన ప్రభుత్వ ఆశయానికి ప్రభుత్వ వైద్య అధికారులు విరుద్ధంగా పనిచేస్తున్నారు. ప్రభుత్వ విధానాలను తుంగలో తొక్కుతూ నార్మల్ డెలివరీలు చేయకుండా సిజరింగ్ కోసం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి పంపడం జరుగుతుంది.పిట్లం క్లస్టర్ హెల్త్ సెంటర్ ఆస్పత్రిలో నేడు నిండు గర్భిణికి సీరియస్ అని చెప్పడంతో బాన్సువాడ ఏరియా ఆసుపత్రికి తరలించే క్రమంలో 108 అంబులెన్స్ లో నార్మల్ డెలివరీ అయింది. వివరాల్లోకి వెళితే కామారెడ్డి జిల్లా పెద్ద కొడపగల్ మండలం కాటేపల్లి గ్రామానికి చెందిన కవిత అనే నిండు గర్భవతి పురిటి నొప్పులు రావడంతో కుటుంబీకులు డెలివరీ నిమిత్తం గురువారం సాయంత్రం 108 కి ఫోన్ చేశారు.వెంటనే అంబులెన్స్ లో పిట్లం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్య సిబ్బంది బి-బ్లడ్ గ్రూప్ మరియు పేగు రెండు రౌండ్లు మెడకు చుట్టుకుని ఉంది అని వెంటనే బాన్సువాడ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లాలని సూచించారు. వెంటనే 108 సిబ్బంది అదే అంబులెన్స్ లో పేషెంట్ కు బాన్సువాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో కవిత నార్మల్ డెలివరీ అయింది. మూడు కేజీల ఆరోగ్యవంతమైన ఆడ శిశువు జన్మించింది. తల్లి బిడ్డ సురక్షితంగా, క్షేమంగా ఉన్నారు. 108 సిబ్బందికి కుటుంబ సభ్యులు అభినందించారు. ప్రజా ప్రతినిధులు ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు ఆస్పత్రిలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందిపై ప్రత్యేక దృష్టి సాధించి పేద ప్రజలకు ఆరోగ్యాన్ని కాపాడాలని పలువురు వేడుకుంటున్నారు. ప్రసవం చేసిన వారిలో పెద్ద కొడపగల్ 108 సిబ్బంది బి గంగారం బి వెంకటేష్ ఉన్నారు.



# భూభారతి చట్టంపై ప్రతి మండల కేంద్రంలో అవగాహన సదస్సులు

## భూభారతి చట్టంపై ప్రతి మండల కేంద్రంలో అవగాహన సదస్సులు



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 25.** 14 ఏప్రిల్ 2025 నుండి మీ సేవా కేంద్రంలో భూ సమస్యలపై దరఖాస్తు సమర్పిస్తే భూ భారతి చట్ట ప్రకారంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, భూ భారతి చట్టం పై జిల్లాలోని ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతీ మండల కేంద్రంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. భూ భారతి చట్టం పై అవగాహన సదస్సులను జిల్లాలో ప్రారంభించడం జరిగిందని, అందులో భాగంగా శుక్రవారం జుక్కల్ మండల కేంద్రంలోని రైతువేదిక, బిచ్కుంద మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో నిర్వహించిన అవగాహన సదస్సులలో కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూ భారతి చట్టం 14 ఏప్రిల్ 2025 న ప్రారంభించడం జరిగిందని . చట్టం పై ప్రజలకు, రైతులకు అవగాహన సదస్సుల ద్వారా అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ధరణీ స్తానంలో భూ భారతి భూమి హక్కుల చట్టం తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఇందులో అన్ని రకాల అప్లికేషన్స్ ఉన్నాయని, హక్కుల రికార్డులలో తప్పుల సవరణ చేసుకోవచ్చని, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయడానికి ముందు భూముల సర్వే, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం జరుగుతుందని, 2014 జూన్ 2 కంటే ముందు గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ భూమిని సాదా బైనామ ద్వారా కొనుగోలు చేసి క్రమబద్ధీకరణ కోసం రైతులు పెట్టుకున్న దరఖాస్తులపై ఆర్డీఓ లు విచారణ చేసి అర్హత ఉన్న వారి నుండి ప్రస్తుత రిజిస్ట్రేషన్ , స్టాంప్ డ్యూటీ వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని తెలిపారు. అట్టి వాటిని రికార్డు లలో నమోదు చేసి పట్టాదారు పాసు పుస్తకం ఇస్తారని తెలిపారు. వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్ చేసే ముందు నిర్ణీత కాలంలో విచారణ చేయడం జరుగుతుందని తెలిపారు. పాసు పుస్తకాలలో భూమి పటం, భూముల సమస్యలు పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్త ఉంటుందని తెలిపారు. తహసీల్దార్ చేసిన మ్యుటేషన్లపై లేదా జారీచేసిన పాసుపుస్తకాలపై అభ్యంతరాలు ఉంటే ఆర్డీఓ కు అప్పీలు చేసుకోవచ్చని, ఆర్డీఓ ఇచ్చిన తీర్పు పై



# మహిళలు, యువతులు ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా షీ టీంలను సంప్రదించండి

## కామారెడ్డి జిల్లా షీ టీం మహిళల రక్షణలో ముందుంటోంది
## మహిళల రక్షణ కొరకే షీ టీం .. జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర,

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 25.** మహిళలు, యువతులు ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా షీ టీంలను సంప్రదించాలని, మహిళలకు రక్షణలో కామారెడ్డి షీ టీం ముందుంటుందనీ జిల్లా ఎస్పీఎం రాజేష్ చంద్ర అన్నారు. కామారెడ్డి జిల్లాలోని విద్యార్థినులు, మహిళా భద్రత కోసం నిరంతరం కృషి చేస్తున్న షీ టీం సభ్యులు సౌజన్య, ప్రవీణలను జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర స్వయంగా అభినందించారు. పాఠశాలలు, కాలేజీల్లో "గుడ్ టచ్ – బ్యాడ్ టచ్" లాంటి కీలక అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, విద్యార్థులకు సరైన మార్గదర్శనం అందించినందుకు ఈ ఇద్దరు మహిళా కానిస్టేబుళ్లకు క్యాష్ రివార్డు ప్రదానం చేశారు. షీ టీం నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు కొత్త చట్టాలపై సమాచారం ఇవ్వడమే కాక, వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుని, అవసరమైన కౌన్సిలింగ్ అందిస్తున్నారు. వారి వివరాలు గోప్యంగా ఉంచుతూ, నిబంధనల ప్రకారం సున్నితంగా పరిష్కారాలు కనుగొం టున్నారు. జిల్లా ప్రజలకు షీ టీం అందుబాటులో ఉండే నంబర్: 8712686094 "మీ రక్షణ మా బాధ్యత" అన్న నినాదంతో, కామారెడ్డి షీ టీం విద్యార్థినులు, మహిళా భద్రత కోసం నిరంతరం పనిచేస్తుందని అన్నారు. విద్యార్థినులు, మహిళలు ఏవైనా ఇబ్బందులు ఎదుర్కొన్నప్పుడు భయపడకుండా ధైర్యంగా ముందుకు రావాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఫిర్యాదు చేసిన వారిని రక్షించడమే కాక, నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పి భరోసా తెలిపారు.



## రైతులు కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చిన వరి ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేయాలి

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 25.** శుక్రవారం గాంధారి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ను కలెక్టర్ పరిశీలించారు. అకాల వర్షాలు కురిసే ఆస్కారం ఉన్నందున రైతులకు టార్పాలిన్స్ అందజేయాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటది వెంటనే మిల్లులకు తరలించాలని అన్నారు. ఇప్పటి వరకు వచ్చిన ధాన్యం వివరాలు, కొనుగోళ్లు జరిగిన వాటి వివరాలు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రాజేందర్, జిల్లా పౌరసరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు, జిల్లా సహకార అధికారి రామ్ మోహన్, తహసీల్దార్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



# భూభారతి చట్టంపై ప్రతి మండల కేంద్రంలో

# అవగాహన సదస్సులు

మొదటి పేజీ తరువాయి...

అభ్యంతరం ఉంటే జిల్లా కలెక్టర్ కు అప్పీలు చేసుకోవచ్చని, కలెక్టర్ ఇచ్చిన తీర్పు పై అభ్యంతరం ఉంటే భూమి ట్రిబ్యునల్ కు అప్పీలు చేసుకోవచ్చని తెలిపారు. ఆధార్ తరహాలో రైతులకు భూదార్ కార్డుల జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి చట్టంలో ఏమైనా అభ్యంతరాలు, అనుమానాలు ఇంతే నివృత్త చేసుకోవచ్చని తెలిపారు. గతంలో ధరణీలో అప్పీలు కు ఆస్కారం లేనందున సివిల్ కోర్టుకు వెళ్ళవలసి ఉండేదని, ప్రస్తుతం తహసీల్దార్ ఇచ్చిన తీర్పులో అభ్యంతరం ఉంటే ఆర్డీఓ కు, ఆర్డీఓ తీర్పులో అభ్యంతరం ఉంటే కలెక్టర్ కు అప్పీలు. చేసుకోవచ్చని, కలెక్టర్ ఇచ్చిన తీర్పు అభ్యంతరం ఉంటే భూమి ట్రిబ్యునల్ కు అప్పీలు చేసుకునే ఆస్కారం ఉంటుందని తెలిపారు. హక్కుల రికార్డుల్లో ఉన్న వ్యక్తి లైసెన్సు గల సర్వేయర్ తో భూమి సర్వే చేయించుకొని మ్యాప్ తయారు చేయించుకున్నట్లయితే మండల సర్వేయర్ సరి చూసిన తర్వాత తహసీల్దార్ పాసుపుస్తమలో సర్వే మ్యాప్ ను ఉంచడం జరుగుతుందన్నారు. ఏ మైన భూ సమస్య ఉంటే సదరు పార్టీలకు నోటీసులు జారీ చేయాలని ఎవిడెన్స్ రికార్డు చేయాలనీ స్పీకింగ్ ఆర్డర్స్ స్పష్టమైన రీమార్కులతో నమోదు చేయాలని తెలిపారు. ప్రస్తుతం మీ సేవలో దరఖాస్తు పెడితే భూ భారతి చట్ట ప్రకారం విచారణ చేపట్టి నిర్ణీత సమయంలోగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. దీర్ఘకాలిక సమస్యలపై విచారణ చేసి స్పీకింగ్ ఆర్డర్స్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. భూ భారతి చట్టం లింగంపేట్ మండలంలో పైలెట్ ప్రాజెక్ట్ కింద అమలు జరుగుచున్నదని తెలిపారు. ప్రజలందరూ భూ భారతి పై అవగాహన కల్పించుకోవాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పంటలు సాగు చేసే పొలాల్లో ఫాం పాండ్స్ నిర్మించుకోవాలని, భూ గర్భ జలాలు అంతరించి పోతున్న తరుణంలో వర్షపు నీటిని భూమిలోకి ఇంకిపోయేవిధంగా ఫాం పాండ్స్, ఇంకుడు గుంతలు, కాంటూరు కందకాలు ఏర్పాటుచేసుకోవాలని రైతులకు సూచించారు. వీటి నిర్మాణాలవలన భూగర్భ నీటి సాంద్రత పెరుగుతుందని తెలిపారు. ప్రతీ గ్రామ



పంచాయతీలో కనీసం 5 ఫామ్ పాండ్స్ నిర్మించాలని, ఉపాధి హామీ పథకం క్రింద ఈ పనులు చేపట్టవచ్చని తెలిపారు. ఉపాధి హామీ సిబ్బంది రైతులకు వివరించి ప్రోత్సహించాలని తెలిపారు. జుక్కల్ లో జరిగిన అవగాహన సదస్సులో రైతులు రమేష్, రాములు మాట్లాడుతూ రైతుల సమస్యలు దృష్టిలో పెట్టుకొని భూ భారతి చట్టం తీసుకురావడం జరిగిందని తెలిపారు. స్థానిక అధికారులు ద్వారా సమస్యలు పరిష్కరించే విధంగా చట్టం తేవడం మంచి పరిణామం అని అన్నారు. అంతకుముందు చట్టం పై రూపొందించిన వివరాలను ఆయా తహసీల్దార్లు వివరించారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు భూ భారతి పై రూపొందించిన వీడియో ప్రదర్శించారు. ఈ సదస్సులోఆయా మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓ లు, రెవిన్యూ సిబ్బంది, గ్రామస్తులు, రైతులు, పలువురు ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# జమ్మూ కాశ్మీర్ పహల్గాంలో

# లష్కరి తోయిబాఉగ్ర దాడి అమానుషం

**రామారెడ్డి ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి)** పాశావీక, అనాగరికమైన చర్యను ఖండించండి. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా కామారెడ్డి జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బి కిషోర్ మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాంలో అత్యంత క్రూరంగా దాడి చేసి 28మంది భారత పౌరులను చంపేయడం అత్యంత కిరాతకమైన చర్య , జమ్మూ కాశ్మీర్ పర్యటక కేంద్రానికి పర్యటకులుగా దేశ విదేశాల నుండి కుటుంబాలతో నూతన దంపతులు హనీమూన్ కు వచ్చి ఆనందంగా గడుపుదామని పర్యటించడానికి వచ్చారు. ఇంతలోనే మానవత్వం మరిచిన మతపిశాచకులు చేసిన దాడి ని ఖండిస్తున్నాం. ఆ దాడిని ఖండిస్తూ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా పార్టీ ముఖ్య నాయకుల సమావేశం రామారెడ్డి మండల కేంద్రంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బి కిషోర్ మాట్లాడుతూ ఈ దాడి దుర్మార్గ చర్యగావ్యక్తం చేయడం జరిగింది. సాధారణ పర్యాటకులే లక్ష్యంగా ఆర్మీ యూనిఫాంలో వచ్చి మతం అడిగి మరీ కాల్పులు జరిపి, దొరికిన వాళ్లను దొరికినట్లు పిట్టలను కాల్చినట్టు కాల్చి రక్తశక్తం చేసి మరణహెూమం చేసిన మత ఉన్మాదుల చర్యలను పిరికిపంద చర్యగా అభివర్ణిస్తున్నామన్నారు. 28మంది పౌరులు ప్రాణాలను పొట్టన పెట్టుకున్న ఉగ్రముఖలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము. అందులో తెలుగు రాష్ట్ర



యువకులు కూడా ఉన్నారు, టెర్రర్ ఎటాకు యావత్ భారత్ ముక్తకంఠంతో ఖండిస్తోంది. ఈ దాడి తీవ్రమైన దిగ్భ్రాంతికరం. ఇది అమానవీయ చర్య, క్షమించరానిది. ఉగ్రదాడులకు పాల్పడే వారిపై యావత్ దేశం ఐక్యంగా పోరాడుతుంది. జమ్మూ కాశ్మీర్ శాంతి పరిస్థితి నెలకొల్పామని గొప్పలు చెప్పుకున్న మోడీ గారు మీ అంతర్గత సమాచార అందించే కేంద్రాల వైఫల్యం.. భద్రత వైఫల్యం కు అద్దం పడుతుందని,అన్నారు.జమ్మూ కాశ్మీర్ లో సాధారణ పరిస్థితి కొరకు ప్రభుత్వం కృషి చేయాలి.370 ఆర్టికల్ రద్దుచేసి రాష్ట్రాన్ని మొత్తాన్ని కేంద్రమే తన ఆధీనంలో తీసుకొని స్వేచ్ఛను హరించివేయడమే అవుతుందని అన్నారు. ఎన్నికల్లో గెలిచిన ప్రభుత్వాన్ని నామమాత్రంగా చేసి వారి హక్కుల్ని కేంద్రమే స్వాధీనం చేసుకోవడమే అవుతుందని తీవ్రంగా విమర్శించారు. అక్కడి ప్రజల్ని అవమాన పరచడమే అవుతుందని ఎద్దేవా చేశారు. పౌరుల ప్రాణాలకు పగడ్బందీ రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తున్నాము. ఆర్టికల్ 370 ని రద్దుచేసి రాజకీయ ప్రయోజనం కొరకు చేసి తప్పిదాలు చేయకుండా ఉంటే బాగుంటుందనేది కేంద్ర ప్రభుత్వనికి మా యొక్క సూచన ఈ దాడిలో మరణించిన వారికి కోటి రూపాయలు గాయపడ్డ వారికి పది లక్షల నష్టపరిహారాన్ని కేంద్ర ప్రభుత్వం ఇవ్వాలని వారు తెలియజేశారు. ఈ సమావేశంలో కార్మిక సంఘం నాయకులు జె ఎర్రన్న, జై బాల్రెడ్డి, ఎస్ స్వామి, నరేష్, కోశాధికారి ఎస్ కిషోర్ ఉన్నారు.




# బాస్ దూకుడు

# ఖాకిలలో కలవరం

**కామారెడ్డి ఏప్రిల్ 25 పట్టణ ప్రజా జ్యోతి** కామారెడ్డి జిల్లా పదవి బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి ఎస్పీ రవిచంద్ర తనదైన శైలిలో దూకుడుగా వివరిస్తున్నారు నిత్యం ఎక్కడో ఒకచోట ఆకర్షించే తనిఖీలు చేస్తూ వీధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న హెూంగార్డ్ నుండి ఎస్సై ల వరకు సస్పెన్షన్లు చేస్తూ వీధిలో అలసత్యం వహిస్తున్న వారి గుండెలను హడలెక్కిస్తున్నారు ఇప్పటివరకు జుంకాలు తాడ్వాయి రామారెడ్డి ఎస్సై యాదవ్ పాటు కానిస్టేబుల్ హెూంగార్డులను సస్పెండ్ చేసిన తన మార్కును చాటుకున్నారు విధులను నిర్లక్ష్యం వహిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని సూటిగాని మెసేజ్ ఇచ్చారు పోలీస్ స్టేషన్కు వివిధ కారణాలతో వచ్చే ఫిర్యాదులు పట్ల నిర్లక్ష్యం వహించిన ఫిర్యాదును స్వీకరించడంతో పాటు నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు చెప్పినటువంటి పోలీసుల గుండెల్లో రైళ్లు పరిగెట్టిస్తున్నరు విధి నిర్వహణలో ఎంతటి వారైనా సహించేది లేదంటూ ముందుకు దూసుకుపోతున్న ఎస్పీ శాంతి భద్రతల పరిరక్షణ కోసం ఆయన చేపడుతున్న చర్యలు సర్వతుల ప్రశంసలు అందుకుంటున్నాయి విధుల్లో నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటున్నారు పోలీస్ స్టేషన్లో జరుగుతున్న తప్పిదాలు అవినీతి అక్రమ విజయాలలో మాత్రం ఎస్పీ రాజేష్ చంద్ర పోలీస్ అధికారులను కూడా ఉపయోగించడం లేదని ఆయన బాధ్యతలు స్వీకరించిన 15 రోజుల్లో ముగ్గురు ఎస్ఐలతో పాటు ఇద్దరు సిబ్బందిపై వేటు వేశారు జూకల్ ఎస్సై ను సస్పెండ్ చేసిన రెండు రోజులకే తాడువై ఎస్సై వెంకటేశ్వర్లు గురువారం రామారెడ్డి ఎస్సై నరేష్ సస్పెండ్ చేశారు పదవ తరగతి పరీక్షల ప్రశ్నలు పత్రాలు బయటకు లీవ్ బాగా వాటిని ఎస్పీ సమర్థవంతంగా కట్టడి చేశాడు దారి తప్పిన పోలీసులను సక్రమ మార్గంలో నడిపేందుకు దేనికి వెనుక లేదు అలాగే సమర్థవంతంగా నిధులు నిర్వహిస్తున్న సిబ్బందిని ప్రోత్సహిస్తూ వారికి రివార్డ్ అందజేస్తున్నారు.

## ఫలితాల వేళ సానుకూల దృక్పథంతో ముందుకు సాగండి: రమేశ్ చైతన్య



**రాజంపేట ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్రంలో పదవ తరగతి ఫలితాలు త్వరలో వెలువడనున్న నేపథ్యంలో విద్యార్థులు మరియు తల్లిదండ్రులు మానసికంగా స్థిరంగా ఉండేందుకు కొన్ని ముఖ్యమైన సూచనలను పాటించాలని ప్రముఖ మానసికోపదేశకులు, ప్రేరణాత్మక వ్యాఖ్యాత రమేశ్ చైతన్య సూచించారు. ఫలితాల సమయంలో మానసిక ఒత్తిడి పెరగకుండా ఉండేందుకు ఆయన ఇచ్చిన సూచనలు ఈ విధంగా ఉన్నాయి: తల్లిదండ్రులకు సూచనలు: 1. మద్దతు ఇవ్వండి: ఫలితాలు ఎలా ఉన్నా పిల్లలతో పాటు నిలబడండి. పరీక్షలు జీవితంలో ఒక భాగం మాత్రమేనని వారికి చెప్పండి. 2. స్నేహపూర్వకంగా ఉండండి: పదిహేను ఏళ్లకు పైబడి ఉన్న పిల్లలతో స్నేహితుల్లా మెలగడం వల్ల వారు బహిరంగంగా మాట్లాడతారు. 3. పరిశీలన: కౌమార దశలో భావోద్వేగాలు అధికంగా ఉంటాయి. పిల్లల ప్రవర్తనను గమనించండి, అవసరమైతే సున్నితంగా మార్గనిర్దేశనం చేయండి. విద్యార్థులకు సూచనలు: 1. సరైన దృక్పథం అలవర్చుకోండి: పరీక్షలు మీ చదువును అంచనా వేయడానికే. ఫలితం అనుకున్నట్లు లేకపోయినా మే నెలలో మరోసారి పరీక్ష రాయచ్చు. 2. ఒత్తిడిని తగ్గించుకోండి: భావోద్వేగంగా ఉన్నపుడు పాటలు వినండి, మంచి సినిమాలు చూడండి, స్నేహితులతో మాట్లాడండి. ఇవి మానసిక ఒత్తిడిని తగ్గించుతాయి. 3. ఓటమిని నేర్పుగా తీసుకోండి: ఓటమి తర్వాత మళ్లీ ప్రయత్నించడం గొప్ప లక్షణం. క్షణికావేశంలో తప్పులు చేయవద్దు. ప్రత్యేకంగా గుర్తుంచుకోవలసిన విషయాలు: జీవితం ఒక పరీక్ష: పరీక్షలో ఫెయిల్ అయితే మరోసారి అవకాశం ఉంటుంది. కానీ జీవితంలో చేసే కొన్ని తప్పులు తిరిగి సరిదిద్దుకోవడం సాధ్యపడకపోవచ్చు. సహాయం తీసుకోండి: మానసిక ఒత్తిడి అధికంగా ఉంటే టెలి మానస్ సేవల నంబర్ 14416 కు కాల్ చేయండి లేదా రమేశ్ చైతన్యను 9347777747 లో సంప్రదించండి. రమేశ్ చైతన్య %-% జూనియర్ లెక్చరర్, ప్రేరణాత్మక వ్యాఖ్యాత, సర్టిఫైడ్ శిక్షణాధారి, జీవిత నైపుణ్యాల పాఠశాల శిక్షకుడు. ఆయన విద్యార్హతలు: ఎం.బి.ఏ, ఎం.ఏ, హెచ్.పి.టి. ఈ సూచనలు పాటించడం వల్ల ఫలితాల వేళ విద్యార్థులు, తల్లిదండ్రులు మానసికంగా ధైర్యంగా ఉండే అవకాశం ఉంటుంది. ఒక పరీక్ష వల్ల జీవితాన్ని నిర్ణయించుకోవద్దని, భవిష్యత్తు కోసం నమ్మకంగా ముందుకు సాగాలని ఆయన సూచించారు.

# ఉగ్రదాడికి నిరసనగా కొవ్వొత్తులతో ర్యాలీ







**రెంజల్, ఏప్రిల్ 25(ప్రజాజ్యోతి ):** రెంజల్ మండలం సాటాపూర్ చౌరస్తాలో శుక్రవారం కాశ్మీర్లో జరిగిన ఉగ్రదాడికి వ్యతిరేకంగా అమరులైన హిందూ పర్యటకులకు అశ్రు నివాళులర్పిస్తూ పాకిస్తాన్ మూర్దాబాద్, హిందూస్తాన్ జిందాబాద్ అంటూ నినాదాలు చేస్తూ కులాలకు, మతాలకు, పార్టీలకు అతీతంగా ఏకమై ముక్తకంఠంతో తీవ్రంగా ఖండించి కొవ్వొత్తులతో సంఘీభావం ర్యాలీ నిర్వహించి నివాళులర్పించి పాకిస్తాన్ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఉగ్రవాదులు ఉగ్రరూపం దాల్చి పర్యాటక అమాయకుల ప్రాణాలను పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదులను తక్షణమే శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మోబిన్ ఖాన్, మాజీ సర్పంచ్ వికార్ పాషా, అయేషా ప్రింటర్స్ సద్దాం , ప్రవీణ్ గౌడ్,క్రాంతి కిశోర్, రవి,శేఖర్, హాలీముద్దీన్, అబిద్ బేగ్, ఎస్ కే అలీమ్, ఎస్.కె అఫ్జల్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.






# మలేరియా దోమల నివారణపై అవగాహన ర్యాలీ

**నాగిరెడ్డిపేట్,ఏప్రిల్25(ప్రజాజ్యోతి):** ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా శుక్రవారం వైద్యాధికారి డాక్టర్ సృజన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లోని పల్లె దవాఖానలో మలేరియా నివారణ పై అవగాహన ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ మాట్లాడుతూ దోమల భారీ నుంచి అప్రమత్తంగా ఉండాలని, ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డే గా తప్పనిసరిగా నిర్వహించుకోవాలని ఆయన సూచించారు. తప్పనిసరి గా దోమతెరలు వాడాలని, జ్వరాలు వచ్చిన వారు తప్పకుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి రక్త పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అనపిలిస్ దోమ ద్వారానే మలేరియా సోపుతోందని దోమలు పెరిగే అవకాశాలు ఉండకుండా తొట్టెలు,నీటి ట్యాంకులు శుభ్రంగా ఉంచాలి" అని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపెర్వైజర్లు,ఏఎన్ఎంలు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని

# విజయవంతం చేయండి

## గ్రామ అధ్యక్షుడు రెడ్డి మల్లేష్

**రామారెడ్డి ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నేత రెడ్డి మల్లేష్ కార్యకర్తల ను ఉద్దేశించి ఈనెల జరగనున్న ఏప్రిల్ 27న వరంగల్ మహా సభ తెలంగాణా మలిదశ ఉద్యమం తెలంగాణ రాష్ట్రం కోసం ఏర్పడ్డ ఏకైక తెలంగాణ ఉద్యమ పార్టీ తెరాస ఆ పార్టీ ఏర్పడి 25 వసంతాలు పూర్తయిన శుభ సందర్భంగా తెలంగాణ సాధించుకున్న ఏకైక పార్టీగా ఆ పార్టీలో నా రాజకీయ ప్రస్థానం మొదలైంది అని గర్వపడుతున్నానని అన్నారు.కెసిఆర్ తెలంగాణలో ఈ పేరు తెలియని వ్యక్తి లేడు. మహాభారతంలో పాండవులు రాజ్యం కోసం 12 సంవత్సరాలు వనవాసం ఒక సంవత్సరం అజ్ఞాతవాసం ఎలాగైతే గడిపారో అదే విధంగా కెసిఆర్ నాయకత్వన 14 సంవత్సరాలు సుదీర్ఘ పోరాటంలో ఎందరో అమరులైనరు. మరెందరో ఆత్మ బలిదానాలు చేసుకున్నారు. ఎన్నో అవమానాలు నిర్బంధాలు, పోలీస్ కేసులు వీటన్నిటిని ఎదిరించి పోరాడిన పార్టీ తెరాస ఆ పార్టీలో పని చేసిన ప్రతి కార్యకర్తకు నా పాదాభివందనం. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ఎందరో త్యాగధనులు ఉన్నారు.వారందరిని స్మరించుకుంటు 27వ తేది ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే సురేందర్ నాయకత్వం లో ముందుకు సాగుతు వరంగల్ ఎల్కతుర్తి సభకు రావలసిందిగా విజ్ఞప్తి చేశారు.మండలం రామారెడ్డి తెలంగాణా మలిదశ




ఉద్యమకారుడు సురేందర్ ముఖ్య అనుచరుణ్ణి. అట్కెలా పెద్ద మల్లేష్ కందూరి నరేష్ అతిథులు పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయిమంటెక్స క్రికెట్ పోటీలకు జిల్లా నుండి ప్రయాణం

**ప్రజాజ్యోతి న్యూస్ ఏప్రిల్ 25** నిజామాబాదు జిల్లా మంటెక్స క్రికెట్ రాష్ట్ర స్థాయి పోటీలకు జిల్లా నుండి టీమ్ 17బాలురు విభాగం పయనం జిల్లా స్థాయి సెలక్షన్ మంచి క్రీడాకారులను తీసి మన జిల్లా కు చెందిన ఎల్ అజయ్, ఏ సిద్దారత్, వి జేమ్స్, డి అనిల్ కుమార్, బి అరవింద్, బి. సాత్విక్, టీ రవి, యూ ఉమాకాంత్, రాజు, పాషా, క్రీడాకారులు రాష్ట్రస్తాయి పోటీలకు ఎంపిక చేయాడము జరిగింది జిల్లా వరంగల్ లో ఫాతిమా స్కూల్ గ్రౌండ్ లో జరిగే పోటీల్లాలో పాలుగోనటారు అనితెలియజేశారు అసోసియేషన్ అధ్యక్షులు అబ్బగోని అశోక్ గౌడ్, ప్రధాన కార్యదర్శి బుస మహేష్, ఉప కార్యదర్శి దాత్తు కిసాధికారి అన్వేష్, ఆర్గనైజషన్ సెక్రటరీ బాలు, చందు,రాంసింగ్, రాజు, వెంటేష్ అందయు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఉపాధి హామీ పని సరే ఆన్లైన్లో హాజరు లేదు

### సీనియర్ మేట్ పై చర్యలు తీసుకోవాలని ఉపాధి హామీ కూలీలు

### పని ప్రదేశంలో ఉండడం లేదని ఆగ్రహం



**ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిది ఏప్రిల్ 25** ఉపాధి హామీ కూలీలకు ఉపాధి హామీ కల్పించి ఆన్లైన్లో హాజరు వేయడం లేదని ఉపాధి హామీ కూలీలు పెద్ద కొడపగల్ ఎంపీడీవో కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. పెద్ద కడపగల్ మండలంలోని కాటేపల్లి గ్రామపంచాయతీ ఉపాధి హామీ కూలీలు ఏప్రిల్ 24వ తేదీ నుండి 30వ తేదీ వరకు మాకు పని కల్పించాలని కాటేపల్లి గ్రామానికి చెందిన పలువురు డిమాండ్ రాసి ఇవ్వడం జరగింది. అందులో నుండి కొందరికి మాత్రమే పని కల్పించి మిగతా వారికి పని కల్పించలేదు.ఉంటే అందరికీ పని ఉండాలి లేకుంటే మొత్తానికే పని ఉండకూడదని,మస్టర్లు పేర్లు రాని వాళ్ళు డిమాండ్ చేశారు. సీనియర్ మేట్టు రాందాస్ ను తమ పేర్లు ఎందుకు రాలేవని ప్రశ్నించగా మీరు పని చేయండి నేను మీకు మస్టర్లో పేర్లు వచ్చే విధంగా చూసి హాజరు వేస్తారని హామీ ఇవ్వగా గురువారం,శుక్రవారం పనిచేశారు. కానీ గురువారం పనిచేసిన (మస్టర్లో పేర్లు వచ్చినవారు, రానివారు అనగా అందరికీ) ఆన్లైన్లో హాజరు వేయలేదు.ఆన్లైన్లో హాజరు కనిపించకపోతే వారికి ఆ రోజుకు సంబంధించిన డబ్బులు ప్రభుత్వం చెల్లించదు.గురువారం మేటు రాందాస్ హాజరు వేయకుండా వ్యక్తిగత పనుల నిమిత్తం వేరే ఊరికి వెళ్లారు. శుక్రవారం ఫోన్లో వివరణ తెలపగా మళ్లీ మీరు పని చేయండి కచ్చితంగా హాజరు వేస్తాను అని హామీ ఇవ్వటంతో పని చేసిన కానీ పని ప్రదేశానికి రాలేదు. విసుగు చెందిన కూలీలు ఎంపీడీవో కార్యాలయానికి శుక్రవారం చేరుకొని ఆందోళన చేశారు. మేటు రాందాస్ ఇష్టానుసారంగా ప్రవర్తిస్తున్నారని, మార్చి నెలలో కొందరు కూలీలతో వ్యక్తిగత వ్యవసాయ పనులు చేపించుకుని హాజరవేశారని ఆరోపించారు. ఉపాధి హామీ పనికి ఆరు రోజుల వచ్చిన వారికి మూడు, నాలుగు రోజుల మాత్రమే ఆన్లైన్లో హాజరు వేస్తున్నారని, మొత్తానికే పనికి రాకుండా ఇంటి వద్ద ఉన్నవారికి హాజరు వేస్తున్నట్లు ఆరోపించారు. మేటు రాందాస్ పై తగిన చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది వినతి పత్రం అందజేశారు.

## వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ జాతీయ పురస్కారానికి

# డాక్టర్ బాలు ఎంపిక

### తలసేమియా చిన్నారుల కోసం రక్తదాన శిబిరాల నిర్వహణకు గాను



**కామారెడ్డి ప్రజాజ్యోతి టౌన్ ఏప్రిల్ 25.** వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ తెలుగు రాష్ట్రాల జాతీయ స్థాయి పురస్కారాలు -2025 కు ప్రకటించిన జాతీయ స్థాయి పురస్కారానికి కామారెడ్డి రక్తదాతల సమూహ వ్యవస్థాపకుడు,ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు ఎంపిక కావడం జరిగిందని ఆదివారం నాడు గోదావరిఖనిలో అందుకోవడం జరుగుతుంది.ఈ అవార్డుకు ఎంపిక చేసిన సంస్థ చైర్మన్ లయన్ డాక్టర్ సురభి శ్రీధర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మంది చిన్నారులు తలసేమియా వ్యాధితో బాధపడుతున్నారని వారి కోసం మెగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి 2500 ల యూనిట్ల రక్తాన్ని సేకరించి అందజేయడం జరిగిందని ఈ సేవను గురించి ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు దక్కించుకొని దేశంలోనే మొదటి సంస్థగా కామారెడ్డి రక్తదాతల సమూహం,ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఐవిఎఫ్ లు సంయుక్తంగా నిలవడం జరిగిందని అన్నారు.ఈ పురస్కారం ఆదుకోవడానికి సహకరించ రక్తదాతలకు మీడియా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేశారు.




# ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం

**రాజంపేట, ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి)** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, రాజంపేటలో శుక్రవారం ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ విజయ మహాలక్ష్మి మాట్లాడుతూ, మలేరియా నివారణలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరం. దోమ కాటుకు గురికాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలి. దోమతెరలు తప్పనిసరిగా వాడాలి. ఇంటి పరిసరాల్లో నిలువ నీరు ఉండకుండా జాగ్రత్త వహించాలి. దోమలు పెరిగే అవకాశాలు ఉండకుండా తొట్టెలు, నీటి ట్యాంకులు శుభ్రంగా ఉంచాలి" అని సూచించారు. ఆమె మరింతగా మాట్లాడుతూ, చికిత్స కన్నా ముందు జాగ్రత్తే మిన్న. ప్రతి వారం శుక్రవారం 'డ్రై డే'గా పాటిస్తూ పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి. మలేరియా నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత. దోమలు పుట్టకుండా, కుట్టకుండా చూసుకోవాలి. ఇంటింటికీ దోమతెరలు వాడితే మలేరియా వచ్చేందుకు అవకాశం ఉండదు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంగీత, ఆరోగ్య సూపర్వైజర్ మంజూర్, గంగామణి, ల్యాబ్ టెక్నీషియన్ సంతోష్, ఔషధ పంపిణీ సిబ్బంది పద్మ, సునీత, ఇందిరా, ఎ.ఎన్.ఎం., ఆశ కార్యకర్తలు పాల్గొని ప్రజలకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమం ప్రజలలో ఆరోగ్యపట్ల చైతన్యం పెంపొందించేందుకు దోహదపడినట్లు అధికారులు తెలిపారు.

# మిషన్ భగీరథ పైప్లైన్ పనులు వేగవంతంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 25.** మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. మిషన్ భగీరథ, మున్సిపల్ అధికారులతో శుక్రవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అర్గుల్ నుండి కామారెడ్డి కి సరఫరా చేసే మిషన్ భగీరథ 14 కిలోమీటర్ల పైప్ లైన్ పనులు వేగంగా పూర్తిచేయాలని అన్నారు. కామారెడ్డి మున్సిపల్ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలకు నీటి సరఫరా చేస్తున్న వివరాలు ఎరోజుకు ఆరోజు సమర్పించాలని మున్సిపల్ అధికారులకు ఆదేశించారు. రోజువారీ కామారెడ్డి కి వస్తున్న నీరు వార్డుల వారీగా సరఫరా చేస్తున్న వివరాలు ప్రతీరోజు సమర్పించాలని అన్నారు. పట్టణ ప్రాంతంలో రీచార్జ్ స్ట్రక్చర్స్ నిర్మాణాలు చేపట్టాలని, ఇంకుడు గుంతలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, వచ్చే వర్షాకాలం నాటికి రేచర్జీ స్ట్రక్చర్స్ నిర్మించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చందర్, మిషన్ భగీరథ ఎస్ఈ రాజేంద్ర కుమార్, ఈఈ నరేష్, మున్సిపల్ కమీషనర్ రాజేందర్ రెడ్డి, ఏఈఈ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# పహాల్గంలో భారతీయులపై దాడి ఖండిస్తూ నిరసన



**రామారెడ్డి ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి ఉమ్మడి సదాశినర్ కేంద్రంలోని వడ్లు ఎల్లారెడ్డి గ్రామంలో శుక్రవారం గ్రామ ప్రజలు కాశ్మీర్లో దాడికి నిరసనగా పహాల్గంలో భారతీయు ల పై దాడిని నిరసిస్తూ అడ్లూర్ ఎల్లారెడ్డి మైనార్టీల ఆధ్వర్యంలో అమర వీరులైన వారి ఆత్మకు శాంతి చేకూరాలని శాంతి ర్యాలీ నిర్వహించడం జరిగింది.



# పహల్గామ్లో మరణించిన వారికి అశ్రునివాళి

### ఎక్స్ సర్వీస్ మెన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ

**కామారెడ్డి ప్రజా జ్యోతి టౌన్ ఏప్రిల్ 25** కామారెడ్డి పట్టణ కేంద్రంలో ఎక్స్ సర్వీస్ మెన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పహల్గామ్ దుర్ఘటనలో మరణించిన వారికి శ్రద్ధాంజలి ఘటిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు నిజాంసా చౌరస్తా నుండి కొత్త బస్టాండ్ వరకు సాగించారు టెర్రరిస్టులను అంతమొందించాలని టెర్రరిజం అనేది ఈ దేశంలో ఉండాలి కూడదని నినాదాలు ర్యాలీగా సర్వీస్ మెన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.



# కామారెడ్డి జిల్లా నుండి 38 మంది హెూంగార్డుల బదిలీ

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 25.** కామారెడ్డి నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల నుండి హెూంగార్డుల బదిలీలు శుక్రవారం జరిగాయి. జిల్లాలు పునర్విభజనలో భాగంగా ఆయా జిల్లాలకు చెందిన హెూంగార్డులు ఇతర జిల్లాలలో సంవత్సర కాలం బదిలీలపై వెళ్లారు. జిల్లాల పునర్విభజనలో భాగంగా సంవత్సరం ఇతర జిల్లాల్లో పనిచేయడం తప్పనిసరి నిబంధనగా పనిచేస్తుంది. నిజామాబాద్ కమిషనరేట్ పరిధిలోని 38 మంది హెూంగార్డులు కామారెడ్డి జిల్లాకు బదిలీ చేయగా, కామారెడ్డి జిల్లాలో పనిచేస్తున్న 38 మంది హెూంగార్డులను నిజామాబాద్ కు బదిలీ అయ్యారు.

# పెహల్గావ్‌లో ఉగ్రదాడి హేయమైన చర్య







**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 25.** శుక్రవారం AICC పిలుపు మేరకు పహల్గామ్ లో జరిగిన ఉగ్రదాడికి నిరసనగా TPCC పిలుపు మేరకు బాన్సువాడ అంబేద్కర్ చౌరస్త లో నిర్వహించిన కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొన్న జిల్లా మైనార్టీ అధ్యక్షులు అబ్దుల్ కాలిక్ ఈ సందర్భంగా మైనార్టీ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ కాలేక్ మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ లోని పెహల్గం వద్ద ఉగ్రవాద దాడిలో అసువులు బారిన పర్యాటకులకు సంతాపం తెలియజేస్తూ, మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామన్నారు. దాడిలో గాయపడిన వారందరూ త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాము, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా జరిగే పోరులో భారత ప్రభుత్వానికి దేశం మొత్తం అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఉగ్రవాదం ఎక్కడున్నా మొత్తం మానవాళికే మరకలాంటిదని, అది ఏ రూపంలో ఉన్న సహించరానిదాని వెల్లడించారు. ఐక్యత అంకిత భావం ద్వారా మాత్రమే ఉగ్రవాదాన్ని ఎదుర్కోగలమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ గంగాధర్, కామారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, గురు వినయ్, పిట్ల శ్రీధర్ ,నార్ల సురేష్, ఎజాస్ , అఫ్రోజ్, మన్నాన్ , గంగాధర్ , ఖామురు, అసద్ ,ఉదయ్ ,తదితరులు పాల్గొన్నారు.



## జోరుగా మద్యం బెల్ట్ షాపుల దందా

### గ్రామాలలో విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు. పుట్టగొడుగుల్లో వెలుస్తున్న బెల్ట్ షాపులు

**సదాశివ నగర్ ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి** సదాశివ నగర్ మండలంలోని వివిధ గ్రామాలలో బెల్ట్ షాపులో మద్యం దందా జోరుగా సాగుతుంది అక్రమ మద్యం బెల్ట్ షాపులపై నిగా పెట్టాల్సిన అధికారులు సిబ్బంది లో పాయకారిగా బెల్టు షాపులో నిరువాకులతో సంబంధాలు పెట్టుకున్నారు తుది బెల్ట్ షాపుల నిర్వాహకులు బెల్ట్ షాపులు విచ్చలవిడిగా పెరిగిపోయాయి బెల్ట్ షాపుల్లో నిర్వాకులు నుంచి అధికారులు సిబ్బంది నెలవారి మామూలు తీసుకుంటున్నారని విమర్శలు వస్తున్నాయి పల్లెల్లో ఎక్కడ చూసినా బెల్ట్ షాపులు కిక్కు ఫుల్లుగా కనిపిస్తుంది గ్రామాల్లో చూసిన ఏ తండాలో చూసిన బెల్టు షాపులు పుట్టగొడుగుల వెలుస్తున్నాయి అనుమతులు లేకుండా విచ్చలవిడిగా వ్యవహరిస్తున్నారు తనిఖీలు చేయవలసిన ఎక్సైజ్ శాఖ అధికారులు తనిఖీ నిర్వహించాలని పలు గ్రామస్తులు కోరుకుంటున్నారు వివిధ గ్రామంలోని బెల్ట్ షాపులు జోరుగా సాగుతున్నాయి తుది వయసుతో సంబంధం లేకుండా యువత మద్యానికి బానిస వద్దు జీవితాలను నాశనం చేసుకుంటున్నారు యువత మద్యానికి బానిస నేరస్తులతో మారి పలు కేసుల్లో చిక్కుకుంటున్నారు అనుమతులు లేకుండా ఇష్టానుసారం గా బెల్ట్ షాపుల్లో నిర్వహిస్తున్న ఎక్సైజ్ శాఖ అధికారులు కన్నెత్తి చూడకపోవడంతో అంతరాయం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు.




## మలేరియా దినోత్సవం

### వైద్యాధికారి సురేష్

**రామారెడ్డి ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి ప్రభుత్వ ఆరోగ్య సెంటర్ లో మలేరియా దినోత్సవంను పురస్కరించుకొని ప్రజలకు అవగాహన కల్పించిన వైద్యాధికారి డాక్టర్ సురేష్ డాక్టర్ సురేష్ మాట్లాడుతూ మలేరియా వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. దోమలు పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు. దోమల వల్ల కలిగే వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ యొక్క కార్యక్రమంలో హెచ్ ఇ బీం ,ఎమ్మెల్యే స్పీ రమ్య, మరియు ఫార్మసిస్ట్ రాజు, ఎల్ టి పవన్ మరియు స్టాఫ్ నర్స్ రేణుకా,ఏ ఎన్ ఎం లు మంజుల, లలిత,,ఆశలు పాల్గొన్నారు.

## ఐదుగుళ్ల వద్ద వంగిన స్తంభంతో స్థానికులుకు పొంచి ఉన్న ప్రమాదం

### పట్టించుకోని విద్యుత్ అధికారులు- ప్రాణాలు పోతేనే పట్టించుకునే లైన్మెన్ విజయ్



**సదాశివ నగర్ ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండల్ భూంపల్లి గ్రామంలో ఉన్న ఐదుగుళ్ల వద్ద కిందికి వంగిన విద్యుత్ స్తంభాలతో స్థానికులు భయాందోళన చెందుతున్నారు ప్రమాదం పొంచి ఉందని స్థానికులు వాపోతున్నారు కొన్ని నెలలుగా విద్యుత్ స్తంభాలు కిందికి వగడం విద్యుత్ తీగలు నేలకు ఆనడంతో ఎప్పుడూ ఏ ప్రమాదం జరుగుతుందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు తుది ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో అని ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని భూంపల్లి గుట్ట నుండి అల్లూరి సీతారామరాజు వరకు ఉన్న విద్యుత్ పోల్ ఎక్కడ ఎక్కడ ఉన్నాయ్ వాటిని సరిచేయాలని గ్రామస్తులు ఆరోపించారు వెంటనే లైన్మెన్ విజయ్ విధుల్లో నుంచి తొలగించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు అంతేకాకుండా కాలినడకన.బైకులపై నడుచుకుంటూ గ్రామానికి వెళ్తున్నామని స్థానికులు అంటున్నారు ఇకనైనా విద్యుత్ అధికారులు స్పందించి కిందికి వంగిన విద్యుత్ స్తంభాలను సరిచేసి ప్రమాదాలు జరగకుండా చూడాలని భూంపల్లి గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు ప్రాణాలు పోతేనే పట్టించుకునే భూంపల్లి లైన్మెన్ విజయ్ ఇకనైనా విద్యుత్ అధికారులు స్పందించి గ్రామంలో వంగి ఉన్న విద్యుత్ పోల్ సరిచేయాలని విద్యుత్ అధికారులను గ్రామస్తులు కోరుతున్నారు.

## అప్పు చెల్లించడంలేదని ఆస్తి నష్టం చేసిన అల్లుడు





**నాగిరెడ్డిపేట్,ఏప్రిల్ 25(ప్రజాజ్యోతి):** అత్తామామలు అప్పు చెల్లించడంలేదని అల్లుడు ఆస్థి నష్టం చేసిన సంఘటన మండలంలోని మసాన్ పల్లి గ్రామంలో చోటు చేసుకుంది.ఎస్సై మల్లారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మసాన్ పల్లి గ్రామానికి చెందిన చాకలి సాయిలు తన యొక్క అల్లుడైన బాలకృష్ణ కుటుంబం వద్ద అవసరం నిమిత్తం రెండు లక్షల రూపాయలు అప్పుగా తీసుకున్నారు.తిరిగి అప్పు చెల్లించడంలో కాలయాపన జరిగిందని,అందుకు ప్రతీకారంగా నా కూతురును ఇంటి వద్ద వదిలి వెళ్లిపోయాడని.మరల తిరిగి మా అల్లుడు బుధవారం రోజున వచ్చి నా కూతురిని అత్తారింటింకి తీసుకువెళ్లినాడు.పై విషయాలు అన్ని మనసులో పెట్టుకొని నా యొక్క అల్లుడైన బాలకృష్ణ గురువారం రోజున అర్ధరాత్రి మా ఇంటి ముందు గల ద్విచక్ర వాహనంతో పాటు,ఊరు బయటగల మా యొక్క వడ్లకుప్పను తగలబెట్టినాడనీ అత్త బాలమణి ఫిర్యాదులో పేర్కొన్నారు.బాలమణి పిర్యాదు మేరకు బాలకృష్ణ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## విద్యుత్ షార్ట్ గేదె మృతి



**రామారెడ్డి ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని జగదాంబ తండా కు చెందిన గంగావతి జగ్గారం తన పొలంలో దున్నపోతు పొలంబడిలో గడ్డిమేస్తుండగా విద్యుత్ వైరుతాలికి విద్యుత్ షాక్ తో అక్కడికక్కడే మృతి చెందింది. విషయంపై విద్యుత్ శాఖ సిబ్బంది స్పందించి ఆ యొక్క కుటుంబానికి న్యాయం జరగాలని కోరారు.